క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



శంకరపట్నం : మండలంలోని ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గజ్జెల హన్మంతు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మూడోసారి ఎమ్మెల్యే టికెట్ వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రసమయికి పూర్తి మద్దతు ప్రకటించి సన్మానించారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు జంపయ్య, సంపత్, గంగారాములు, భాగ్యలక్ష్మి, రవి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

'కవ్వంపల్లి'ని కలిసిన యాస్వాడ గ్రామస్తులు



సన్మానిస్తున్న యాస్వాడ గ్రామస్తులు

గన్నేరువరం: మండలంలోని యాస్వాడ గ్రామానికి చెందిన గ్రామస్తులు డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గం ఇన్‌చార్జి కవ్వంపల్లి సత్యనారాయణను బుధవారం కరీంనగర్‌లో కలిసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.. కవ్వంపల్లి గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పర్శయ్య, అంజయ్య, నర్సయ్య, హన్మంతు, అనిల్, మలయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య, అంజయ్య, నర్సయ్య, శ్రీనివాస్, నర్సయ్య, బాలయ్య ఉన్నారు.

ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక



సిద్ధు

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్ గ్రామానికి చెందిన వేల్పుల సిద్ధు ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో అర్హత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ మేరకు సర్పంచ్ కొడిగూటి శారద ప్రవీణ్ హర్షం వ్యక్తంచేశారు. అనంతరం సర్పంచ్‌తోపాటు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం



పీఏసీఎస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

చొప్పదండి: జాతీయ స్థాయిలో 93 వేల సహకార సంఘాల్లో చొప్పదండి పీఏసీఎస్ మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ఏఎంసీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్ అన్నారు. జాతీయ మొదటి ఉత్తమ పీఏసీఎస్‌గా ఎంపిక కావడం పట్ల చైర్మన్ వెల్మ మల్లారెడ్డిని ఆయన బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, ఏనుగు స్వామి రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

గన్నేరువరం: ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికల నిర్వహణకు చొరవ చూపాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఫాహీమ్‌కు మైలారం గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు దుడ్డు నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలో 16 మండలాల్లో 243 ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల సొసైటీలున్నాయని తెలిపారు. గ్రామాల్లోని అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నికలు నిర్వహించేలా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి లెంకల మల్లయ్య, యాదవ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జీల కుమార్‌యాదవ్, రాష్ట్ర నాయకులు జీల మహేశ్ యాదవ్, జీల శ్రీనివాస్ యాదవ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటా మట్టి సేకరణ



మానకొండూర్: మండలంలోని ముంజంపల్లిలో మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీగా ఇంటింటా తిరిగి మట్టి సేకరించారు. కార్యక్రమంలో నియోజవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల చంద్రయ్య, సొన్నాకుల శ్రీనివాస్, కుమార్, అశోక్, రమేశ్ పటేల్, అంజి, కొండ్ర వరప్రసాద్, పిట్టల నరేశ్, పి ట్టల అనిల్, అజయ్, సురేశ్, సంపత్ పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి

మానకొండూర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజవర్గంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే వేడుకల్లో విద్యార్థులు సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చిగురుమామిడి : కృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు



జమ్మికుంట : ఉట్టి కొడుతున్న చిన్నారులు



హుజూరాబాద్ రూరల్ : వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో..



రామడుగు: కొక్కెరకుంట అంగన్‌వాడీ కేంద్రంలో..



రామడుగు: విన్నర్స్ పాఠశాలలో గోపికల వేషధారణలో చిన్నారులు



చొప్పదండి: సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారులు



గంగాధర : కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



రామడుగు : అక్షర పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

పేదలకు అండగా ప్రభుత్వం



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కౌశిక్‌రెడ్డి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి
- పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జమ్మికుంట: సంక్షేమం, అభివృద్ధిలో పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగంపేట, శాయంపేట, శంభునిపల్లితోపాటు తదితర గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా మంజూరైన 13 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. శంభునిపల్లి గ్రామ దేవతలైన భూలక్ష్మి, మహాలక్ష్మి దేవాలయానికి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రంలో నెంబర్ వన్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

హుజూరాబాద్ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించేలా ప్రభుత్వం తరపున చొరవ చూపాలని కోరుతూ బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఐఎఫ్ నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రుద్రారపు రామచంద్రం,కో కన్వీనర్ మారేపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రేణిగుంట్ల సాగర్, దేవునూరి రవీందర్, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ల శేఖర్, మేకల మల్లేశ్, రొంటాల రాజ్ కుమార్, రామగిరి సారయ్య, రఘు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించాలి

వీణవంక: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు వీణవంకలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి మండల అధ్యక్షుడు పర్లపల్లి తిరుపతి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా అమలు కాలేదన్నారు. సెప్టెంబర్ 19నుంచి 22వరకు అత్యవసర పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో వర్గీకరణ అంశం లేవనెత్తి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రుద్రారపు రాంచంద్రం, శ్రీనివాస్, రేణుగుంట్ల సాగర్, వసంత్, దేవునూరి రవీందర్, సంపత్, రాజేశ్ తదితరుఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: మండలంలోని బూర్గుపల్లి, లింగంపల్లి గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన దాదాపు వందమంది యువకులు బుధవారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మూడోసారి పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్‌కు చెందిన బీఎస్పీ నాయకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

జమ్మికుంట : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో సీపీఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అఖిల భారత కమిటీ పిలుపు మేరకు 6,7 తేదీల్లో మండల కేంద్రాల్లో ధర్నాలు, 8న కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తామన్నారు. యువతకు ఉద్యోగ కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించడం లేదన్నారు. పేదలపై పరోక్ష పన్నుల భారం మోపుతూ పాలన కొనసాగిస్తున్నాయన్నారు.



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కార్యక్రమంలో జోన్ కమిటీ కార్యదర్శి శీలం అశోక్, సభ్యులు కొప్పుల శంకర్, జక్కుల రమేశ్, దండిగారి సతీశ్, కన్నం సదానందం, రాజకుమారి, రావుల ఓదేలు, ఐలయ్య, మధునయ్య, సమ్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హిమ్మత్‌నగర్ వాసికి డాక్టరేట్

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన గెల్లు అశోక్ యాదవ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను ప్రకటించింది. గెల్లుమల్లయ్య-లక్ష్మి దంపతుల కుమారుడు అశోక్ యాదవ్ హైదరాబాద్‌లోని ఓయూల్లో ఇంఫాక్ట్ ఆఫ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఆన్ ద గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఎట్ రాంపూర్ ఏరియా వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ స్టేట్ అనే అంశంపై పీహెచ్‌డీ చేశా రు. పర్యావరణ శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శశికల పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తిచేయగా యూ నివర్సిటీ అధికారులు గ్రంథాన్ని పరిశీలించి డాక్టరేట్ ప్రకటించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అశోక్‌కు అభినందనలు తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి



సిబ్బందితో మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ

ఇల్లందకుంట: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ అన్నారు. బుధవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై దృష్టి సారించాలన్నారు. సీఐ కిషోర్, ఎస్సై రాజకుమార్ ,సిబ్బంది తదితరులున్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రానున్న ఎన్నికల దృష్ట్యా బుధవారం ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్‌పూర్‌లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి ఇంటింటా తిరిగారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు సాంబారి కొంరయ్య, మండల ప్రధానకార్యదర్శి మంకు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య, నాయకులు బోయిని సది, ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీశ్, విష్ణుమాచారి, గడ్డం అనిల్‌కుమార్, చెప్యాల సంతోష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



చొప్పదండి: మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్



ఇల్లందకుంట : గర్భిణులకు సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ అధికారి, సర్పంచ్ రఫీఖాన్

- మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్ : చిన్నారుల పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు పౌష్టికాహారం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. బుధవారం పట్టణంలోని 26వ వార్డులోని ఇస్లాంపుర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు. 30వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పైళ్ల వెంకట్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇష్రత్ సుల్తానా అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అటికం శారద, అంగన్‌వాడీ టీచర్లు అటికం రజిత, చెన్నాల సునీత, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే శ్రేష్ఠం

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషన్ మా కార్యక్రమంలో భాగంగా బుధవారం గర్భిణులకు సీమంతం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాలే శ్రేష్ఠమన్నారు. సర్పంచ్ ఎండీ.రఫీఖాన్, ఉపసర్పంచ్ స్వరూప, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో..

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం సందర్భంగా పోషకాహారంపై చిన్నారులు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీపీ చిలుక రవీందర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో కస్తూరి, ఏసీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, సర్పంచ్ సౌజన్య, విజయ, సుశీల, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయాలి



మాట్లాడుతున్న లక్ష్మీ కిరణ్



మాట్లాడుతున్న తహసీల్దార్ రాణి

మానకొండూర్ రూరల్: నియోజకవర్గంలోని అన్నిమండలాల అధికారులు, బీఎల్వోలు 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరినీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని ఎలక్టోరల్ అధికారి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గస్థాయి మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదుచేయాలన్నారు. ఈనెల 19వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందని, అర్హులైన వారు పేరునమోదు చేసుకోవాలన్నారు. తహసీల్దార్లు రాజు, వెంకట్‌రెడ్డి, అనుపమ, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరించాలి

జమ్మికుంట: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాణి సూచించారు. బుధవారం పట్టణంలోని చాణక్య డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజా స్వామ్యం లో ఓటుహక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి జయశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వీణవంక: ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు రైతుల సమస్యలను పట్టించుకోలేదని, రాష్ట్రఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలిచారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి గెలవడం ఖాయమన్నారు. పలువురు కార్యకర్తలు, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత



తిమ్మాపూర్ : మండలకేంద్రానికి చెందిన మాతంగి సంపత్ (ఇంద్ర) ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బీఆర్ఎస్ నాయకుడు, భారత్ జాగృతి నియోజకవర్గ అధ్యక్షుడు పోలు రాము బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థికసాయాన్ని నాయకులు అందజేశారు.